మనం
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
శుక్రవారం | 24 | నవంబర్ | 2023 | పేజీలు : 8



# కేసీఆర్ మాటలకు బెదరను



- ప్రజలు దొంగకు సద్దులు కట్టవద్దు
- గజ్వేల్ ప్రజల కష్టాల్లో అండగా ఉంటా
- ధర్మాన్ని గెలిపించే బాధ్యత ప్రజలదే
- గజ్వేల్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్

7 లో

# దుబ్బాకు పట్టిన శని సీఎం కేసీఆర్



- అమెరికాలో బాత్‌రూమ్‌లు కడిగేవాడ్ని మంత్రిని చేశాడు
- డిసెంబర్‌లో కేసీఆర్ ఇంటికి వెళ్లడం ఖాయం
- కొత్త ప్రభాకర్‌రెడ్డి గడీల దగ్గర కాపలాదారుడు
- దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం
- చెరుకు శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి



దుబ్బాక/దుబ్బాక టౌన్, నవంబర్ 23, మనం న్యూస్‌: ఉన్నత విద్యాభ్యాసం చేసి విద్యాబుద్ధులు నేర్చుకున్న గడ్డకు న్యాయం చేయాల్సిందిపోయి అల్లుడితో కలిసి దుబ్బాకకు రావాల్సిన నిధులను సైతం సిద్దిపేటకు, గజ్వేల్‌కు తరలిస్తూ దుబ్బాక నియోజకవర్గానికి సీఎం కేసీఆర్ శనిలా దాపురించాడని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. గత కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప కొత్తగా బిఆర్ఎస్ హయాంలో దుబ్బాక

మిగతా 2లో..



# బంగారు తెలంగాణ పేరిట కేసీఆర్ మోసం

దుబ్బాక/చేగుంట, నవంబర్ 23, మనం న్యూస్‌: అన్నివర్గాలకు సమన్యాయం కల్పించాల్సిన ప్రభుత్వం బంగారు తెలంగాణ పేరుతో సీఎం కేసీఆర్ యావత్ తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేస్తున్నాడని జనసేన అధినేత, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఆరోపించారు. అవినీతి బిఆర్ఎస్ పాలనతో తెలంగాణకు ఒరిగేదేమీ లేదని, సామాజిక న్యాయం, సామాజిక స్పృహ కలిగిన బీజేపి పార్టీతోనే సామాజిక తెలంగాణ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గురువారం రోజున దుబ్బాక నియోజకవర్గ బీజేపి అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావుకు మద్ధతుగా నియోజకవర్గ పరిధిలోని చేగుంటలో నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున యువకులు, మహిళలు వేలాదిగా

మిగతా 2లో..

- సామాజిక తెలంగాణ బీజేపితోనే సాధ్యం
- ప్రజల కోసం పరితపించే నాయకుడు రఘునందన్‌రావు
- రఘునందన్ గెలుపు నియోజకవర్గ అభివృద్ధికి మలుపు
- జనసేన అధినేత, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్

# కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకుంటే మంచిది

దౌల్తాబాద్, నవంబర్ 23, మనం న్యూస్‌: ఒక బాధ్యత గల పదవిలో ఉండి ప్రజలచేత ఎన్నుకోబడిన నాయకుడిని పట్టుకొని ఇష్టం వచ్చినట్లుగా దుర్భాషలాడిన కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకుంటే మంచిదని, లేదంటే తిరిగి అమెరికా పంపుతామని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ హెచ్చరించారు. ఇటీవల దౌల్తాబాద్ మండలంలో ప్రచారానికి వచ్చిన కేటీఆర్ ఎమ్మెల్యే రఘునందన్ రావు పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలు, దుర్భాషల పట్ల అరవింద్ కేటీఆర్‌పై ఘాటుగా స్పందిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం రోజున దుబ్బాక బీజేపి అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావుకు మద్ధతుగా దౌల్తాబాద్ మండల కేంద్రంలో


మిగతా 3లో..

- సంస్కారం లేని వ్యక్తి మంత్రిగా ఉంటే అభివృద్ధి కాదు అధోపాతాళానికే
- కేసీఆర్‌ను గద్దె దించాల్సిన సమయం ఆసన్నమైంది
- బిఆర్ఎస్‌కు దోచుకోవడం తప్ప అభివృద్ధి చేయడం తెలియదు
- రఘునందన్‌రావును గెలిపించి బిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలి
- నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్



# దుబ్బాకు పట్టిన శని

# సీఎం కేసీఆర్





మొదటి పేజీ తరువాయి..

నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి కానరావడం లేదన్నారు. గురువారం రోజున దుబ్బాక కాంగ్రెస్ పార్టీ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి చేపట్టిన విజయభేరి సభలో రేవంత్‌రెడ్డి పాల్గొని శ్రీనివాస్‌రెడ్డికి మద్ధతుగా మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నుండి దుబ్బాకకు ఎంతో ఘన చరిత్ర ఉందని, నాడు దుబ్బాకకు చెందిన దివంగత నేత ముత్యంరెడ్డి రాష్ట్రవ్యాప్తంగా మంచి పేరు సంపాదించి దుబ్బాకకు రావాల్సిన నిధులను ప్రభుత్వం నుండి తీసుకువచ్చి దుబ్బాక నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక నీళ్లు, నిధులు, నియామకాలు అని చెప్పి అన్ని వర్గాల ప్రజలను కేసీఆర్ మోసం చేశారని ఆరోపించారు. తెలంగాణ ఏర్పడగానే దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి నాటి నుండి నేటి వరకు రాష్ట్ర ప్రజలను పూర్తిగా మోసం చేశారన్నారు. అమెరికాలో బాత్‌రూమ్‌లు కడిగే తన కొడుకు కేటీఆర్‌ను తీసుకువచ్చి మంత్రిని చేశాడని, ఆయనేమో తండ్రిని చూసి ఎగిరెగిరి పడుతున్నాడన్నారు. కేసీఆర్ కుటుంబ పాలనకు, వారి అధికార అహంకారాన్ని త్వరలోనే బొందపెట్టాలని, డిసెంబర్ నెలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, కేసీఆర్ ఇంటికి వెళ్లడం రెండూ ఒకేసారి జరుగుతాయన్నారు. నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి ఇంత వరకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు.



రాష్ట్రంలో సాగుతున్న గడీల పాలనను ప్రజలంతా చేయి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని, నేడు దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలుచున్న కొత్త ప్రభాకర్‌రెడ్డి గడీల వద్ద కాపలాదారుడిలా వ్యవహరిస్తాడన్నారు. అయితే మూడేళ్లపాటు ఉప ఎన్నికల్లో గెలిచిన రఘునందన్‌రావుకు తన పార్టీ కార్యకలాపాలు చూసుకోవడానికే సమయం సరిపోయింది తప్ప దుబ్బాక ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. బిఆర్ఎస్, బీజేపి పార్టీలు రెండూ ఒకే గూటి పక్షులని, గల్లీలో తిట్టుకొని ఢిల్లీలో కలుసుకునే నాయకులన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు లక్షల కోట్ల అప్పులు చేసి ప్రజలపై మోయలేని భారాన్ని మోసంధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చివేశారని మండిపడ్డారు. మరోవైపు దుబ్బాకకు రావాల్సిన నిధులను మంత్రి హరీష్‌రావు సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్లకు తరలించి దుబ్బాక ప్రజలకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దివంగత నేత ముత్యంరెడ్డి దుబ్బాక నియోజకవర్గంలో చేసిన సేవలు ఎనలేనివని, ఆయన వ్యవసాయ రంగంలో ఈ ప్రాంతంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారు. కావున ప్రజలంతా రాష్ట్రంలో సాగుతున్న ఈ రాక్షస పాలనను అంతమొందిండచానికి ఈనెల 30న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకు ఓటేసి దుబ్బాక కాంగెరస్ అభ్యర్థిగా చెరుకు శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. అంతేకాకుండా రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది సైతం కాంగ్రెస్ పార్టీయే అని, కాంగ్రెస్‌తోనే దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొంగరి రవి, మున్సిపల్ పట్టణ అధ్యక్షులు రెడ్డి, మంద శ్రీనివాస్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బురాని శ్రీకాంత్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.








# బంగారు తెలంగాణ పేరిట కేసీఆర్ మోసం

మొదటి పేజీ తరువాయి..

తరలి వచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఏ అశయాలతో తెలంగాణ సాధించుకున్నామో ఆ ఆశయాలన్నీ నేడు బిఆర్ఎస్ పాలనలో పూర్తిగా అడుగంటిపోయాయని, అమరుల త్యాగాలకు విలువ లేకుండాపోయిందన్నారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం దళితుడిని, బిసిని ముఖ్యమంత్రి చేస్తానన్న సీఎం కేసీఆర్ ఇంత వరకు హామీలు నెరవేర్చలేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలన ను ప్రశ్నిస్తూ మాధవనేని రఘునందన్‌రావు ప్రజల పక్షాప ప్రజా గొంతుకై నిలుస్తున్నాడని, ఇలాంటి నాయకుడు దొరకడం దుబ్బాక నియోజకవర్గ ప్రజల అదృష్టమన్నారు. రఘునందన్‌రావు రాజకీయవేత్తగానే కాకుండా వకీల్‌సాబ్‌గా కూడా ఎదుటి వారి గుండెల్లో గుబులు పుట్టించేలా తనదైన రీతిలో నిజాన్ని నిర్భయంగా వెల్లడిస్తూ, ప్రజలకు జరగాల్సిన న్యాయం కోసం పోరాడే వ్యక్తి అని కొనియాడారు. ఆంధ్రా నాకు కన్న తల్లి అయితే, తెలంగాణ నా పెంపుడు తల్లి అని, ఇక్కడ ప్రజల ప్రేమాభిమానాలు ఎన్నటికీ మర్చిపోలేనన్నారు. దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే రఘునందన్‌రావు కోసమే తాను ఇక్కడిదాకా వచ్చానని, బిఆర్ఎస్, కాంగ్రెస్ అవినీతి నాయకుల మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోయి అభివృద్ధిని కోల్పోవద్దన్నారు. రఘునందన్‌రావు గెలుపు దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి మలుపు అవుతుందని, ఇప్పటికే మూడేళ్ల కాలంలో దుబ్బాకలో చాలా వరకు అభివృద్ధి చేసినట్లుగా తాను గుర్తించడం జరిగిందని, అలాంటి నాయకుడిని దుబ్బాక ప్రజలు చేజార్చుకోవద్దని, కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకుల మాయమాటలను తిప్పికొట్టాల న్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కమలం పువ్వు గుర్తుకు ఓటేసి రఘునందన్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను విజ్ఞప్తి చేశారు. అనంతరం బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావు మాట్లాడుతూ పదేళ్ల అధికారంలో ఉండి చేగుంట ప్రాంత విద్యార్థుల కోసం బిఆర్ఎస్ నాయకులు డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయలేని అసమర్థులన్నారు. కానీ తాను అధికారంలోకి రాగానే చేగుంటలో డిగ్రీ కళాశాల కోసం ప్రతిపాదనలు పంపితే కావాలనే మంత్రి హరీష్‌రావు ఆ ప్రతిపాదనను ఆపివేయించారని, ఇది నిజాం కాదా అని ప్రశ్నించారు. వారు చేయరు, చేయలేరు కానీ తాను చేసేదానికి అడ్డుపడి నేడు తానేమీ చేయలేదనడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా ప్రజలు నిజానిజాలు గ్రహించి బిఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్పి బీజేపిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంగళరావు, మాజీ ఎంపిపి పాండు, మండల పార్టీ అధ్యక్షులు భూపాల్, నార్సింగి మండల పార్టీ అధ్యక్షులు బాల్‌రెడ్డి, ఏఎంసి మాజీ ఛైర్మన్ సుజాత, గొల్లపల్లి సర్పంచ్ ఎల్లారెడ్డి, రెడ్డిపల్లి ఎంపిటిసిలు శంభుని రవి, మహిళా మోర్చ అధ్యక్షురాలు లావణ్య, యువ మోర్చ అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్, బీజేపి నాయకులు నదీమ్ హసన్ అలీ, రఘువీరారావు, బాలచందర్, హరిశంకర్, బిక్షపతి, రతన్, గణేష్, మహేష్ , సాయిబాబా, సత్యపాల్‌రెడ్డి, వేణుతోపాటు మహిళా నాయకురాలు సుధారెడ్డి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకుంటే మంచిది

మొదటి పేజీ తరువాయి..

నిర్వహించిన రోడ్ షోకు నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ హాజరై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత సంస్కారం లేని వ్యక్తిని మంత్రిగా కూర్చుండబెడితే అభివృద్ధి జరగడం కాదు కదా రాష్ట్రం పూర్తిగా అధోగతిపాలవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేటీఆర్‌తోపాటు కేసీఆర్ కుటుంబంలో ఎవరికీ ఇతరుల పట్ల సంస్కారం, గౌరవం, కనీస మర్యాద ఇవ్వాలన్న ఇంగిత జ్ఞానం కూడా లేదని, అలాంటి వారు రాష్ట్రాన్ని పాలిస్తూ అప్పుల రాష్ట్రంగా మార్చివేసి ప్రజలను అమాయకులను చేసి ఆటబొమ్మల్లా ఆడుకుంటున్నారన్నారు. కేటీఆర్ ఇకనైనా



నోరు అదుపులో పెట్టుకోవాలని, లేనిపక్షంలో ఏ అధికారాన్నైతే చూసుకొని కేటీఆర్ ఎగురుతున్నాడో అదే అధికారాన్ని ప్రజలు తొలగించి తిరిగి అమెరికా పంపే రోజులు వస్తాయని హెచ్చరించారు. కారు గుర్తు బిఆర్ఎస్, చేతి గుర్తు కాంగ్రెస్ పార్టీలు రెండూ ఒక్కటేనని, రెండు పార్టీలకు ఈసారి దుబ్బాక ప్రజలు కోలుకోలేని రీతిలో కమలం పువ్వు గుర్తుకుఓటేసి రఘునందన్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఏర్పాటు నుండి నేటి వరకు కేసీఆర్ అబద్ధాలు చెప్పుకుంటూనే బతుకుతున్నాడని, వారి అబద్ధాల మేడలకు ఇక రోజులు దగ్గరపడ్డాయని, కేసీఆర్‌ను ప్రజలంతా త్వరగా ఇంటికి సాగనంపాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ నాయకులు దుబ్బాక నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకుండా నేడు కేవలం మూడేళ్లపాటు అధికారంలో ఉండి రఘునందన్‌రావు చేసిన అభివృద్ధిని గురించి మాట్లాడకుండా ఏం చేశాడని మాట్లాడడం సిగ్గుచేటన్నారు. పదేళ్లలో చేయలేని చేతకాని దద్దమ్మలు మరోసారి అధికారమిస్తే ఏ విధంగా అభివృద్ధి చేస్తారని ఆయన ప్రశ్నించారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను కేసీఆర్ కుటుంబం పూర్తిగా దోచుకుంటుందని, తెలంగాణ వచ్చిన కొత్తలో ఉన్న కేసీఆర్ కుటుంబ పరిస్థితి, నేటి కుటుంబ పరిస్థితిని ప్రజలు ఒక్కసారి గమనించాలన్నారు. బిఆర్ఎస్‌కు దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజా సంక్షేమం పట్టదని ఎద్దేవా చేశారు. అలాంటి బిఆర్ఎస్‌ను అసెంబ్లీలో ప్రశ్నల వర్షంతో తన కంఠంతో ఉరుములు మెరుపుల శబ్దాల మాదిరిగా భయపెట్టించే ప్రశ్నించే గొంతుక అయిన రఘునందన్‌రావును దుబ్బాక నియోజకవర్గ ప్రజలు మరోసారి గెలిపించి ఐదేళ్ల పాటు అవకాశం కల్పిస్తే, సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్ల తరహాలో దుబ్బాక నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. కావున ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గ ప్రజలంతా



తమ విలువైన ఓటు హక్కును కమలం పువ్వు గుర్తుకు ఓటేసి బావబామ్మర్దులను ఇంటికి సాగనంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోతురాజు కిషన్, మాజీ ఎంపిపి మంగమ్మ రామస్వామి గౌడ్, మండల ఉపాధ్యక్షులుగడ్డమీద స్వామి, సర్పంచ్‌లు సుఖేందర్‌రెడ్డి, లావణ్య నరసింహారెడ్డి, కేత కనకరాజు, భూపాల్‌రెడ్డి, రామస్వామి గౌడ్, సత్యనారాయణ గౌడ్, రమేష్, లక్ష్మణ్, గణేష్, రమేష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.





# ఈటలకు అండగా ముదిరాజ్‌లు

**-కలిసికట్టుగా ఉండి ఈటల గెలుపుకు కృషి చేస్తాం**

**-బీజేపి జిల్లా మోర్చ కార్యదర్శి మన్నె శ్రీనివాస్ ముదిరాజ్**

ములుగు, నవంబర్ 23, మనం న్యూస్ః కొందరు స్వార్థ ప్రయోజనాల కోసమే ముదిరాజ్‌లను విడదీయాలని కుట్రలు చేస్తున్నారని, ముదిరాజ్‌లంతా ఈటల రాజేందర్‌కు సంపూర్ణ మద్ధతు తెలుపుతున్నారని బీజేపి జిల్లా మోర్చ కార్యదర్శి మన్నె శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. గురువారం ములుగు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులంతా కలిసి గజ్వేల్ బీజేపి అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్ధతు పలుకుతున్నారన్నారు. కొంతమంది తెరాస పార్టీ ముదిరాజ్ నాయకులు ముదిరాజ్ సంఘంలో ఉండి ముదిరాజ్ బిడ్డను విమర్శించడం సరికాదన్నారు. మన వర్గానికి చెందిన వ్యక్తి నాయకుడిగా నిలిస్తే మన సామాజిక వర్గంతోపాటు సాటి వర్గాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. పక్షపాత ధోరణి వదిలి సామాజిక న్యాయం కోసం బిసి బిడ్డ అయిన ఈటల రాజేందర్ గెలుపు కోసం అంతా కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ముదిరాజ్ కులస్తులంతా కలిసి గజ్వేల్‌లో ఈటల రాజేందర్ గెలుపుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అన్నబోయిన యాదగిరి, సాయికిరణ్, కొండు నర్సింలు, కొత్తూరు మల్లేష్, ముత్యాలు, కరుణాకర్, శ్రీకాంత్, కాశమైన శ్రీనివాస్, కొత్తూరు వినోద్, జి. నర్సింలు, భాను ప్రసాద్, మల్లేష్, లక్ష్మి నర్సింలు, చంద్రయ్య, గణేష యాదగిరి, రమేష్, శ్రీను, సురేష్, సంజీవులు, రాము, శంకు, వెంకటేష్, కరుణాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## దుబ్బాకలో ఎగిరేది కాషాయ జెండాయే

**బీజేపి నాయకులు లింగాల సదానందరెడ్డి**



మిరుదొడ్డి, నవంబర్ 23, మనం న్యూస్ః దుబ్బాకలో కాషాయ జెండా ఎగరడం ఖాయమని బీజేపి నాయకులు లింగాల సదానందరెడ్డి అన్నారు. గురువారం మిరుదొడ్డి మండల కేంద్రంలో బీజేపి నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధిలో కుంటు పడిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయకుండా తూతూ మంత్రంగా అమలు చేస్తూ ప్రజలను మభ్య పెట్టడం జరుగుతుందన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు చెప్పే మాటలు ప్రజలు నమ్మవద్దన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు పుల్లూరి భరత్, బాలకిషన్, నవీన్‌తోపాటు తదితరులు ఉన్నారు.

# నేను ఎవరికీ అమ్ముడు పోలేదు

**-వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద పసుపునీళ్ల స్నానం, ప్రమాణం**

**-సిద్దిపేట బీజేపి అభ్యర్థి దూది శ్రీకాంత్‌రెడ్డి**

సిద్దిపేట అర్బన్, నవంబర్ 23, మనం న్యూస్ః కొందరు కావాలనే అధికార పార్టీకి నేను అముమడు పోయానని దుష్ప్రచారం చేస్తున్నారని, తాను ఎవరికీ అమ్ముడు పోలేదని సిద్దిపేట బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి దూది శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద పసుపు నీళ్లతో స్నానం చేసి తాను ఎవరికీ అమ్ముడు పోలేదని ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా సవాల్‌కు కట్టుబడి నేను ఆలయంలో ప్రమాణం చేశానని తనపై ఇప్పటికైనా దుష్ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. నేను డబ్బులకు అమ్ముడు పోయే వ్యక్తిని కాదని ఆత్మాభిమానం కల వ్యక్తిని అన్నారు. నాకు హరీష్‌రావు డబ్బులు ఇవ్వలేదని, నేను ఎవరికీ బినామీ కాదని స్పష్టం చేశారు. నాపై ఎన్నో అక్రమ కేసులు నమోదు చేసినా భయపడలేదని, ప్రజల కోసం నిరంతరం పోరాడుతూనే ఉన్నానన్నారు. తన చివరి శ్వాస వరకు బీజేపిలోనే ఉంటానని, తాను తనువు చాలించినా తనపైన బీజేపి జెండానే ఉంటుందని భావోద్వేగానికి గురయ్యారు. బిఆర్ఎస్‌కు ఓటమి భయం మొదలైందని, అందుకే కావాలని నాపై కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. తాను పేదవాడినని, నాకు ఎలాంటి ఆస్తులు లేవన్నారు.



నియోజకవర్గ ప్రజలు ఈసారి బీజేపికి ఓటు వేసి ఒక్క అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు బాసంగారి వెంకట్, కోడూరు నరేష్, గోనె మార్కండేయులు, అంబటిపల్లి శ్రీనివాస్, రాజిరెడ్డి, యాదగిరి, నవీన్‌రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.







## దుండగులను తక్షణమే శిక్షించాలి

**-పొన్నాలలో రాజీవ్ గాంధీ విగ్రహం ధ్వంసం**

**-త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు**



సిద్దిపేట అర్బన్, నవంబర్ 23, మనం న్యూస్ః సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల దాబాల వద్ద ఏర్పాటు చేసిన రాజీవ్‌గాంధీ విగ్రహాన్నిధ్వంసం చేయడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ నాయకులు గంప మహేందర్, అత్తు ఇమామ్‌లు అన్నారు. సిద్దిపేటలో గురువారం రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి చర్యలు తీసుకోవాలని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని, దీన్ని ఓర్వలేక కొందరు రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేయడం సరికాదన్నారు. ఎన్నికలు ఉన్నందున ఇలాంటి కవ్వింపు చర్యలకు పాల్పడితే చూస్తూ ఊరుకోబోతమన్నారు. పోలీసులు తక్షణమే దుండగులను గుర్తించి శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గయజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## డిపాజిట్‌ల కోసమే బీజేపి, కాంగ్రెస్‌ల ఆరాటం

**-ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి**

**-బిఆర్ఎస్‌లో చేరిన ఆయా పార్టీల యువకులు**



ములుగు, నవంబర్ 23, మనం న్యూస్ః బీజేపి, కాంగ్రెస్ నాయకులు కేవలం తమ డిపాజిట్ల కోసమే ఆరాటపడుతున్నారని ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం ములుగు మండల పరిధిలోని బండ మైలారం గ్రామంలో సర్పంచ్ కృష్ణ ఆధ్వర్యంలో బీజేపి, కాంగ్రెస్ పార్టీల నుండి సుమారు 50 మంది యువకులు ప్రతాప్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్బంగా ఆయన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలు కేవలం వారి డిపాజిట్లు కాపాడుకోవడానికే ఆరాటపడుతాయని ఎద్దేవా చేశారు. గజ్వేల్‌లో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులే బిఆర్ఎస్‌ను మరోసారి గెలిపిస్తాయని, హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ మరోసారి నిలుస్తారన్నారు. ప్రతిపక్షాల అబద్ధపు ప్రచారాలతో ప్రజలను మభ్యపెడుతున్నారని, వారికి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఈనెల 30 తర్వాత వారి అడ్రస్ గల్లంతవ్వడం ఖాయమన్నారు. పార్టీలో చేరిన వారిలో అనిల్, మహేష్, నాగరాజు, రమేష్, ఆనంద్, నర్సింలు కుమార్, దేవేందర్, మల్లేష్, హనుమంత్, రాజు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, తెరాస పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వడ్డెర సంఘం మండలాధ్యక్షునిగా వలపు యాదగిరి

**వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు కుంచెం శేఖర్**



కొమురవెల్లి, నవంబర్ 23, మనం న్యూస్ః వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు కుంచెం శేఖర్ ఆధ్వర్యంలో గురువారం వడ్డెర సంఘం కమిటీ హాల్‌లో జిల్లా ఉపాధ్యక్షులు, మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షులుగా దేశెట్టి బిక్షపతిని, మండల అధ్యక్షునిగా వల్లెపు యాదగిరి, ఉపాధ్యక్షులుగా దేశెట్టి చిత్తారి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దేశెట్టి కృష్ణ, కార్యదర్శిగా శ్రీకాంత్, యూత్ అధ్యక్షులుగా నరేష్, మండల మహిళా అధ్యక్షురాలుగా దేశెట్టి తిరుపతమ్మ, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలుగా దేశెట్టి రోజను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వల్లెపు యాదగిరి మాట్లాడుతూ మండలంలో సుమారు నాలుగు వందల కుటుంబాలున్నాయని, ఆర్థికంగా వెనుకబడిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బోదాసు యాదగిరి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంచెం రవి, దేశెట్టి వెంకటయ్య, దేశెట్టి మల్లయ్య, దేశెట్టి యాదయ్య, దేశెట్టి సత్తయ్య, మహిళా విభాగం దేశెట్టి కవిత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సిపి శ్వేత



జగదేవ్‌పూర్, నవంబర్ 23, మనం న్యూస్ః త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో జగదేవ్‌పూర్‌తోపాటు మర్కుక్ పోలీస్ స్టేషన్‌లను సిద్దిపేట సిపి శ్వేత గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పోలీస స్టేషన్‌ల పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ బూత్‌లను గుర్తించి ముందస్తు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నా. ఎన్నిక ల కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు అయిన బైండోవర్ కేసులు, నాన్ బెయిలబుల్‌తోపాటు పలు కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు ఎన్నికల సందర్భంగా సమిష్టిగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిపి రమేష్, రూరల్ సిఐ జానకిరామ్‌రెడ్డి, ఎస్ఐలు శంకర్, చంద్రమోహన్‌తోపాటు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలే బిఆర్ఎస్‌కు హ్యాట్రిక్ విజయం అందిస్తాయి



మిరుదొడ్డి, నవంబర్ 23, మనం న్యూస్ః రాష్ట్రంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని వైస్ ఎంపిపి పోలీస్ రాజులు, కో ఆప్షన్ సభ్యులు హైమద్ అన్నారు. గురువారం మిరుదొడ్డి మండల పరిధిలోని అల్వాల గ్రామంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలో జరగని అభివృద్ధి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సారథ్యంలో దుబ్బాక నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు కేవలం వారి ఉనికిని కాపాడుకోవడం కోసమే ప్రజల్లో ప్రచారం నిర్వహిస్తున్నారన్నారు. బీజేపి, కాంగ్రెస్ నాయకుల మాయామటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్వాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు కాంగ్రెస్ చేసింది శూన్యం

- కేసీఆర్‌తోనే ముస్లిం, మైనార్టీల అభివృద్ధి
- ఆలోచించి ఓటు వేయాలి
- హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్, ఎమ్మెల్యేగా వొడితల
- రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ ఆలీ



హుస్నాబాద్,నవంబర్ 23,(మనం న్యూస్)ః 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ముస్లింల అభ్యున్నతికి చేసిందేమీ లేదని రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు. పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో గురువారం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ముస్లిం, మైనార్టీల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన హజరైనారు. ఈ సందర్భంగా హోం మంత్రి మహమూద్ ఆలీ మాట్లాడుతూ కాంగ్రెస్, బిజేపి ముస్లింలను ఏనాడు పట్టించుకోలేదన్నారు. ముస్లింలు అంటే ఓల్డ్ సిటీ అని, అల్లర్ల కేరాఫ్ అని ముద్ర వేశారన్నారు. వారికి ఈ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు. ఒకప్పుడు ఆర్ఎస్ఎస్ ప్రచారక్‌గా పని చేసిన రేవంత్‌రెడ్డి టీడీపీలో చేరి, ఆనంతరం కాంగ్రెస్ టిపిసిసి అధ్యక్షుడిగా కొనసాగడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్‌లో ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలు పాటిస్తున్న రేవంత్‌రెడ్డి ముస్లింల సంక్షేమం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం ఎలా పని చేస్తాడని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలించిన 50 ఏండ్ల పాలనలో ముస్లింలకు డిప్యూటీ సీఎం పదవి కూడా ఇవ్వలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. కాంగ్రెస్ పాలనలో ముస్లిం పిల్లలు హోటల్స్‌లో చాయకప్పులు కడిగేవాళ్లు అని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. సీఎం కేసీఆర్ ముస్లిం, మైనార్టీల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు. 204 మైనార్టీ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేసి జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేశారన్నారు. ఇప్పుడు డిగ్రీ కళాశాలలుగా మార్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. మైనార్టీ పాఠశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థులు వైద్యవిద్య, ఇంజనీరింగ్ అభ్యసిస్తున్నారన్నారు. ముస్లిం, మైనార్టీల విద్యార్థులకు విదేశీ విద్య కోసం రూ.20 లక్షలు అందిస్తున్నారని ఆయన గుర్తు చేసారు. ఎంతో మంది మైనార్టీ బిడ్డలువ విదేశాల్లో చదువుతు న్నారని ఆయన తెలిపారు. రంజాన్ కానుకగా దుస్తులు, షాదీ ముబారక్‌కు రూ.లక్షా 16 వేలు అందిస్తున్న ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. సీఎం కేసీఆర్ కలిసిన ప్రతిసారి మైనార్టీలకు నిధుల కొరత ఉందా?ఏమైనా సమస్యలున్నాయా? మరిన్ని నిధులు కేటాయించాలా ? అని తనను అడుగు తుంటారని ఆయన గుర్తు చేసారు. ముస్లింల ప్రార్ధన మందిరాలకు ప్రత్యేక నిధులు కేటాయించారని, ఇమామ్‌లకు గౌరవ వేతనం ఇచ్చిన ఘనత సీఎం



కేసీఆర్‌కే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలు రాగానే మన జాతిని దెబ్బతీసే విషపూరిత మాటలతో రెచ్చగొట్టే పార్టీలు వస్తుంటాయని, ఆలోచించి ఓటు వేయాలని ఆయన కోరారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కెప్టెన్ కుటుంబాన్ని ఆదరించాలన్నారు. రాష్ట్రంలో హ్యాట్రిక్ సీఎం కేసీఆర్‌ను, హుస్నాబాద్‌లో హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా వొడితల సతీశ్‌కుమార్‌కు ఓటు వేసి గెలిపియ్యాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, ఎంపీపీ లకావత్ మానస, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎడబోయిన రజిని, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్వర్, ముస్లిం సోదరులు, సోదరీమణులు, మైనార్టీ నాయకులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

## బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**-ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లోకి చేరికలు**

దౌల్తాబాద్, నవంబర్ 23, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి బిఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నట్లు దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. దౌల్తాబాద్ యూత్ లీడర్ సయ్యద్ ఖలీలుద్దీన్ సమక్షంలో ఉప్పరపల్లి గ్రామానికి చెందిన పలువురు ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి ఆద్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈస ందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో గెలిచిన రఘునందన్‌రావు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా అమలు చేయకపోవడంతో ఇప్పుడు జరగబోయే ఎన్నికల్లో ఇంటికి పంపే సమయం ఆసన్నమైందన్నారు. కావున కార్యకర్తలు మరో వారం రోజులు కష్టపడి పని చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పార్టీలో చేరిన వారిలో మహేందర్, అభిలాష్, చిదుగు భాను, స్వామి, వేణు, కమలాకర్, కరుణాకర్, వెంకటేష్, శివ, నవీన్‌లు



ఉన్నారు.



## యుజిడి పేరుతో పట్టణాన్ని ధ్వంసం చేశారు

**-అభివృద్ధికై కాంగ్రెస్‌కు ఓటేయండి**

**-సిద్దిపేట కాంగ్రెస్ అభ్యర్థి పూజల హరికృష్ణ**



సిద్దిపేట అర్బన్, నవంబర్ 23, మనం న్యూస్ః అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో సిద్దిపేట పట్టణంలోని రోడ్లన్నీ పూర్తిగా ధ్వంసం చేశారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పూజల హరికృష్ణ ఆరోపించారు. పట్టణంలోని 38, 39, 40 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ సిద్దిపేట పట్టణం అభివృద్ధి చెందిందని బిఆర్ఎస్ నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని, వార్డుల్లోకి వచ్చి చూస్తే ఏం అభివృద్ధి చేశారో అర్థం అవుతుందన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సిద్దిపేట అభివృద్ధికై ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గంప మహేందర్, బొమ్మల యాదగిరి, అత్తు ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులు ఇయ్యనోడు సన్నబియ్యం ఇస్తాననడం హాస్యాస్పదం

**బీజేపి సిద్దిపేట ఎమ్మెల్యే అభ్యర్థి దూది శ్రీకాంత్‌రెడ్డి**

సిద్దిపేట, నవంబర్ 23, మనం న్యూస్ ప్రతినిధిః పదేళ్ల పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వని కేసీఆర్ ప్రభుత్వం మళ్లీ గెలిస్తే సన్నబియ్యం ఇస్తామనడం హాస్యాస్పదంగా ఉందని బీజేపి సిద్దిపేట ఎమ్మెల్యే అభ్యర్థి దూది శ్రీకాంత్‌రెడ్డి విమర్శించారు. గురువారం సిద్దిపేటలోని 9, 10 వార్డుల్లో బీజేపి శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరీష్‌రావు గొప్పలు చెప్పుకోవడం తప్ప నియోజకవర్గంలో పేద ప్రజలకుచేసిం దేమీ లేదన్నారు. కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, కోమటి చెరువు అభివృద్ధి





పేరుతో కోట్ల రూపాయలు దండుకున్నాడని ఆరోపించారు. యువతకు ఉపాధి చూడానికి ఫ్యాక్టరీలు ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు. కరోనా కష్టకాలంలో ప్రధాని మోదీ ఉచితంగా టీకాలు ఇప్పించారని, ఉచిత రషన్ బియ్యం పంపిణీ చేశారని పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే బిఆర్ఎస్‌కు వేసినట్లే అని, కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన అభ్యర్థులు బిఆర్ఎస్‌లోకే వెళ్తారని ఆరోపించారు. ప్రజలు ఈ ఒక్కసారి బీజేపికి అవకాశం ఇవ్వాలని, తమ విలువైన ఓటును కమలం పువ్వు గుర్తుకు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు విద్యాసాగర్, బాసంగారి వెంకట కొడూరి నరేష్, పత్రి శ్రీనివాస్ యాదవ్, లక్ష్మారెడ్డి, సత్యనారాయణ, మార్కండేయులు తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో ఎన్నికల విధులు నిర్వర్తించాలి

## జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

సిద్దిపేట రూరల్, నవంబర్ 23, మనం న్యూస్ః ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. గురువారం సమీకృత కార్యాలయ సముదాయంలో హుస్నాబాద్, సిద్దిపేట నియోజకవర్గాల జనరల్ అబ్జర్వర్ జయశ్రీ, దుబ్బాక, గజ్వేల్ నియోజకవర్గాల జనరల్ అబ్జర్వర్ మన్మోహన్ ప్రసాద్, పోలీస్ అబ్జర్వర్ సోనమ్ టెన్సింగ్ బూటియా సమక్షంలో జిల్లాలోని క్రిటికల్ పోలింగ్ స్టేషన్లో ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేందుకు నియమించిన మైక్రో అబ్జర్వర్లకు రెండవ స్థాయి శిక్షణ తరగతులను జిల్లా మాస్టర్ ట్రైనింగ్ ప్రధాన అధికారి అయోధ్యరెడ్డి బృందం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమంలో పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్, మైక్రో అబ్జర్వర్ సత్యజిత్, ఎలక్షన్ సూపరిండెంట్ రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధిని ఆకాంక్షించే వారు బిఆర్ఎస్‌కు ఓటేయాలి

## -బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి మంజులత

దుబ్బాక, నవంబర్ 23, మనం న్యూస్ః రాష్ట్రంలో అభివృద్ధిని ఆకాంక్షించే వారు బిఆర్ఎస్‌కు ఓటు వేయాలని దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి సతీమణి మంజులత కోరారు. గురువారం మండలంలోని పెద్దచీకోడు, కమ్మరపల్లి గ్రామాల్లో జెడ్పి ఛైర్‌పర్సన్ రోజాశర్మతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కత్తి పోటుకు గురై చావు అంచుల దాకా వెళ్లిన ప్రభాకర్‌రెడ్డిపై ప్రతిపక్షాలు కోడి కత్తి, మొండి కత్తి అంటూ వెటకారంగా మాట్లాడుతున్న మాటలు వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. దుబ్బాక ప్రజలు కాంగ్రెస్, బీజేపిలకు తగిన బుద్ధి చెప్పి కారు గుర్తుకు ఓటేసి ప్రభాకర్‌రెడ్డి గెలుపుకు కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధి బీజేపి, కాంగ్రెస్‌తో జరగలేదని, వారి మాటలకు మోసపోతే గోస పడుతారన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి ఫలాలను అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఆమె వెంట ఎంపిపి కొత్త పుష్పలత, జెడ్పిటిసి కడతల రవిందర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కొత్త కిషన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాంరెడ్డి, నరేష్ తదితరులు ఉన్నారు.







# సిపియం నుండి కళావతి, రమణారెడ్డి, భాస్కర్‌లు బహిష్కరణ



చేర్యాల, నవంబర్ 23, మనం న్యూస్ః పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ క్రమశిక్షణకు భిన్నంగా వ్యవహరించిన జిల్లా నాయకురాలు దాసరి కళావతి, ఐనాపూర్, లెనిన్ నగర్ సర్పంచ్‌లు రమణారెడ్డి, సనాది సబిత భాస్కర్‌లను సిపియం ప్రాథమిక సభ్యత్వం నుండి బహిష్కరిస్తున్నట్లు సిపియం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ప్రకటించారు. చేర్యాల మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలకు, నిర్ణయా లకు భిన్నంగా వ్యవహరిస్తూ బూర్జువా పార్టీలతో జతకట్టి పార్టీ శ్రేణులను గందరగోళానికి గురి చేసి పార్టీకి నష్టం చేయాలని చూసిన వారిని బహిష్కరి స్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, సిపియం చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట్‌మావో , మద్దూరు మండల కార్యదర్శి ఆలేటి యాదగి రితోపాటు తదితరులు పాల్గొన్నారు.




# ఎన్నికల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలి

## -పోలీస్ కమీషనర్ శ్వేత

కొమురవెల్లి, నవంబర్ 23, మనం న్యూస్ః నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని పోలీస్ కమీషనర్ శ్వేత అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఆమె సందర్శించి పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం సిపి శ్వేత, సిఐ సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఓటు వజ్రాయుధమని, ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ద్వారా ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడంలో ఓటు ప్రాధాన్యత చాలా గొప్పదని, ఓటు హక్కును ప్రజలు ప్రలోభాలకు గురి కాకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఎవరైనా వ్యవహరించినా, అల్లర్లకు పాల్పడినా వెంటనే కంట్రోల్ రూమ్ లేదా డయల్ 100కు తెలియజేయాలన్నారు.

# ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

## -కేంద్ర బలగాల ఆధ్వర్యంలో ఫ్లాగ్‌మార్చ్



సిద్దిపేట రూరల్, నవంబర్ 23, మనం న్యూస్ః ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధమని, ప్రతి ఒక్కరు ఓటును సద్వినియోగం చేసుకోవాలని వన్ టౌన్ సిఐ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం సిపి ఆదేశాల మేరకు వ న్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగారెడ్డిపల్లి, ఇమాంబాద్, ఇందిరమ్మ కాలనీలలో ఎస్ఐ రంజిత్‌రెడ్డి, పోలీస్ సిబ్బందితో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి అన్ని రకాల ప్రనాళికలు తయారు చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా ప్రలోభాలకు గురి చేస్తే పోలీస్ కంట్రోల్ రూమ్ 87126 67100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# ప్రజల గుండె చప్పుడు సీఎం కేసీఆర్

## -ఎంపిటిసి అన్నెబోయిన ఆంజనేయులు



గజ్వేల్, నవంబర్ 23, మనం న్యూస్ః బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేద ప్రజల గుండెచప్పుడు సీఎం కేసీఆర్ అని అక్కారం ఎంపిటిసి అన్నెబోయిన ఆంజనేయులు అన్నారు. సీఎం కేసీఆర్‌కు మద్ధతుగా గురువారం కోనాపురం గ్రామంలో గడప గడపకు ప్రచారం నిర్వహించి కేసీఆర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిలో గజ్వేల్ రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. సీఎం కేసీఆర్ మూడవసారిహ్యాట్రిక్ సీఎంగా నిలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అరుణ మల్లేశం, తెరాస పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ, రామకృష్ణ, శ్రీకాంత్, నాగరాజు, చంద్రమౌళి, అనిల్, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ మాటలకు బెదరను



**-ప్రజలు దొంగకు సద్దులు కట్టవద్దు**
**-గజ్వేల్ ప్రజల కష్టాల్లో అండగా ఉంటా**
**-ధర్మాన్ని గెలిపించే బాధ్యత ప్రజలదే**
**-గజ్వేల్ బీజేపి అభ్యర్థి ఈటల రాజేందర్**





గజ్వేల్, నవంబర్ 23, మనం న్యూస్: సీఎం కేసీఆర్ మంత్రాలకు చింతకాయలు రాలవని, నీ మాటలకు బెదిరే వ్యక్తిని కాదని గజ్వేల్ బీజేపి అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. గజ్వేల్ మండల పరిధిలోని అమ్మదీపూర్, బంగ్లా వెంకటాపూర్, రంగంపల్లి గ్రామాల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ సమావేశానికి హాజరై మాట్లాడారు. కేసీఆర్ హయాంలో గజ్వేల్ ప్రజలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. బీజేపి అధికారంలోకి వస్తే ఇంట్లో ఇద్దరికి పింఛన్‌లు ఇప్పిస్తామని, కేసీఆర్ తాటాకు చప్పుళ్లకు భయపడే వారెవరూ ఇక్కడ లేరన్నారు. గజ్వేల్‌తోపాటు రాష్ట్రంలో బీజేపిని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రజలు కృషి చేయాలన్నారు. బీజేపి అధికారంలోకి వస్తే బిసిని సీఎం చేస్తామని ప్రధాని హామీ ఇచ్చారన్నారు. బీజేపి అధికారంలోకి వస్తే క్వింటాల్ బియ్యం రూ. 3100లకు కొనుగోలు చేస్తామని, నాలుగు సిలిండర్‌లు ఉచితంగా అందిస్తామని, ఉచిత వైద్యం అందించడంతోపాటు జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామన్నారు. గజ్వేల్‌లో జరుగుతున్న అన్యాయాన్ని ఎదురించడానికి తాను వచ్చాయని, తన వెంట నియోజకవర్గ ప్రజలంతా ఉన్నారన్నారు. గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా దగ్గర ఉండి సమస్య పరిష్కరిస్తానన్నారు. కావున గజ్వేల్‌లో ధర్మాన్ని గెలిపించే బాధ్యత ప్రజల్లోనే ఉంద ని, దొంగకు మాత్రం సద్దులు కట్టవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో జస్వంత్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారు మహేష్, సురేష్, కుడితల రాములు, అనూప్, బీజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేమంతా సీఎం కేసీఆర్ వెంటే

**-మద్దతు తెలిపిన భవన నిర్మాణ కార్మికులు**



గజ్వేల్, నవంబర్ 23, మనం న్యూస్: తామంతా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే సీఎం కేసీఆర్ వెంటే ఉంటామని భవన నిర్మాణ కార్మికుల సంఘం సభ్యులు తెలిపారు. గురువారం భవన నిర్మాణ కార్మికుల ఆత్మీయ సమ్మేళనానికి ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈస ందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌కు మద్దతుగా భవన నిర్మాణ కార్మికులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్మికులకు సీఎం కేసీఆర్ అండగా ఉన్నారన్నారు. భవన నిర్మాణ కార్మికుల గురించి భీమా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ అన్ని గ్రామాల్లో, పట్టణాల్లో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసి భవన నిర్మాణ కార్మికులకు మరింత ఉపాధి కల్పించారన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇండ్ల నిర్మాణాలు విరివిగా పెరిగాయన్నారు. రాష్ట్రంలో భవన నిర్మాణాలకు ఇతర రాష్ట్రాల నుండి కూడా వచ్చి ఉపాధి పొందుతున్నారన్నారు. భవన నిర్మాణ కార్మికులందరూ మేమంతా సీఎం కేసీఆర్ వెంటే అని నినాదాలు చేస్తూ టీఆర్ఎస్‌కే మా మద్ధతు అని ప్రకటించారు.





## కాంగ్రెస్, బీజేపిల నుండి
## బిఆర్ఎస్‌లోకి చేరికలు

చేర్యాల, నవంబర్ 23, మనం న్యూస్: చేర్యాల మండల పరిధిలోని నాగపూర్ గ్రామంలో కాంగ్రెస్, బీజేపి పార్టీల నుండి గురువారం బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బిఆర్ఎస్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ నియోజకవర్గ అభివృద్ధి పల్లా రాజేశ్వర్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. చేరిన వారిలో నాగపురి గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు జీడాల సురేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీను, మహేందర్, బీజేపి నుండి వార్డు సభ్యులు చిరుమల్ల కిష్టమ్మ, చంద్రశేఖర చారి, దేవలపల్లి స్వరూప, తలారి నారాయణతో పాటు 30 మంది పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలోఎంపిపి ఉల్లంపల్లి కర్ణాకర్, సర్పంచ్ బండమీది సంతోషి కరుణాకర్, ఉప సర్పంచ్ ఎల్లేశం, గ్రామ యూత్ అధ్యక్షులు స్వామి, గ్రామశాఖ అధ్యక్షులు భీమరాజు, సీనియర్ నాయకులు నర్సింలు, సత్యనారాయణ, బ్రహ్మచారి పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలి

సిద్దిపేట, నవంబర్ 23, మనం న్యూస్ ప్రతినిధి: తెలంగాణ శాసనసభ ఎన్నికలలో భాగంగా జిల్లాలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులుగా నియమించబడి తమ ఓటును ఇతర జిల్లాలోని శాసనసభ నియోజకవర్గాల్లో కలిగి పోస్టల్ బ్యాలెట్ ఓటు కోసం దరఖాస్తు చేసుకొని పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయాల్సిన వారు ఈనెల 24, 25వ తేదీలలో ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఐడిఓసిలో కింది ఫ్లోర్‌లో ఏర్పాటు చేసిన కేంద్రంలో వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు.

## పొలంలో బయటపడిన అస్థిపంజరం

**-బాలిగారి జోగవ్వగా గుర్తింపు**



దుబ్బాక, నవంబర్ 23, మనం న్యూస్: దుబ్బాక పట్టణానికి చెందిన బాలిగారి జోగవ్వ (75) మతి స్థిమితం సరిగా ఉండేది కాదు. ఈ క్రమంలో గత నెల 10వ తేదీన కూతురు ఇంటికి వెళ్లి వస్తానని చెప్పి అదృశ్యమైం ది. కూతురు ఇంటికి కూడా వెళ్లకపోవడంతో వృద్ధురాలి కుమారుడు అదే నెల 13వ తేదీన తన తల్లి కనిపించడం లేదని పేర్కొంటూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చశారు. ఆ తర్వాత పాత సరస్వతి గ్లోబ్ స్కూల్ వెనుక ఉన్న వ్యవసాయ పొలంలో రైతులు వరి కోస్తుండగా దుస్తులతో కూడిన అస్తిపంజరం బయటప డింది. వెంటనే కుటుంబీకులు అక్కడికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి అస్థిపంజరంపై ఉన్న ఆభరణాలు, దుస్తులను గుర్తించి గత నెలలో కనబడకుండాపోయిన వృద్ధురాలు జోగవ్వగా వారు గుర్తించారు. మతిస్థిమితంతోపాటు కళ్లు సరిగ్గా కనబడకపోవడంతో పొలంలో పడి మృతి చెంది ఉండవచ్చని, మృతదేహం పూర్తిగా కుళ్లిపోవడంతో అక్కడే శవపరీక్ష నిర్వహించి వృద్ధురాలి మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదు

**-ఇద్దరు ఉద్యోగుల సస్పెండ్**

**-మెదక్ జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా**



మెదక్/పాపన్నపేట, నవంబర్ 23, మనం న్యూస్: ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మెదక్ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా హెచ్చరించారు. సాధారణ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నియమావళి ప్రకారం విధుల్లో నిర్లక్ష్యం వహించి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పాపన్నపేట మండల పరిధిలోని కొత్తపల్లి ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహం వార్డెన్ మనోహర్‌ను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా హవేలి ఘనపూర్ మండల పరిధిలోని నాగపూర్ గ్రామానికి చెందిన విఓఏ యాదగిరి ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ గ్రామాల్లో మహిళా సంఘాలను మభ్యపెడుతూ సౌభాగ్యలక్ష్మి పథకం కింద రూ. 3 వేలు ప్రభుత్వం నుండి వస్తాయని ప్రచారం చేశారని ఫిర్యాదు రావడంతో అధికారులు విచారణ చేపట్టి సదరు ఉద్యోగిని విధుల నుండి తొలగించినట్లు రాజర్షి షా తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయ ప్రచారాల్లో పాల్గొనకూడదని ఆయన హెచ్చరించారు.

# బిఆర్ఎస్‌తోనే భవిష్యత్తు





సిద్దిపేట, నవంబర్ 23, మనం న్యూస్ ప్రతినిధిః తొమ్మిదేళ్ల పాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ సమన్యాయంతో ముందుకు సాగుతున్న ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని, బిఆర్ఎస్‌తోనే ప్రజలందరికీ భవిష్యత్తు ఉందని మాజీ ఛైర్మన్ కడవేర్గు రాజనర్సు అన్నారు. గురువారం బిఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారంలో భాగంగా 15, 01, 19వ వార్డులలో పర్యటించి ప్రజలకు బిఆర్ఎస్ మేనిఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల మనిషి, ప్రజా నాయకుడు హరీష్‌రావుకు ఓటేసి గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలోనే ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో



పాలుపంచుకుంటూ అనునిత్యం నియోజకవర్గ అభివృద్ధికై పని చేసే హరీష్‌రావుతోనే సిద్దిపేట అభివృద్ధి చెందుతుందని అన్నారు. కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు పాతూరి సులోచన శ్రీనివాస్, రెడ్డి విజయేందర్‌రెడ్డి,గ్యాదరి రవి బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపులను బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమే గుర్తించి పది ఎమ్మెల్యే స్థానాలను కేటాయించి అన్ని రకాల పదవులను అందించిందని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య అన్నారు. గురువారం మున్నూరుకాపు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ హ్యాట్రిక్ సాధించి సీఎం అయ్యేందుకు తాము కృషి చేస్తామని, హరీష్‌రావుకు లక్షా యాభై వేల మెజార్టీ ఇచ్చేందుకు భాగస్వామ్యమవుతామన్నారు. మున్నూరుకాపుల కోసంలో ప్రతి నియోజకవర్గంలో రెండెకరాల భూమి కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాజనర్సు, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ మెంబర్ సాయిరామ్, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు నాయకం మల్లయ్య, దేవులపల్లి ఎల్లయ్య, అల్లం ఎల్లం, ఆకుల హరీష్, నాయకం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



–నంగునూరులో... నంగునూరు మండల పరిధిలోని కొండంరాజ్‌పల్లి, ఖాతా గ్రామాల్లో గురువారం తెరాస పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం







నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పిటిసి తడిసిన ఉమ వెంకట్‌రెడ్డి, ఆయిల్ ఫామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, రామచంద్రారెడ్డి, ఏఎంసి ఛైర్మన్ రాగుల సారయ్యలు మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావుకు ఈసారి లక్షా యాభై వేల మెజార్టీతో గెలిపించడమే లక్ష్యంగా ప్రజల్లోకి వెళ్లడం జరుగుతుందన్నారు. ప్రతి ఇంటి నుండి బిఆర్ఎస్‌కు అపూర్వ స్పందన లభిస్తుందన్నారు. బిఆర్ఎస్ అమలు చేసిన సంక్షేమ పథకాలే పార్టీకి బలమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దువ్వల మల్లయ్య, బద్దిపడిగ కృష్ణారెడ్డి , సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.









